శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# పరిపాలన సౌలభ్య దృష్ట్యా ప్రణాళిక విభాగంలో భారీ మార్పులుచేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 7 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో పరిపాలన సౌలభ్య దృష్ట్యా భారీ మార్పులకు కమిషనర్ యం. సూర్యతేజ శనివారం వివిధ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగముగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా విధులు నిర్వహిస్తున్న వి. వేణును రూరల్ నియోజకవర్గం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అదనపు ఇన్చార్జ్ గా బాధ్యతలను, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ బాబు కు అర్బన్ నియోజకవర్గ అసిస్టెంట్ సిటీప్లానర్ గా అదనపు బాధ్యతలను అప్పగించారు. పట్టణ ప్రణాళిక విభాగంలోని అన్ని సచివాలయాల యందు పనిచేయుచున్న వార్డు ప్లానింగ్ కార్యదర్శులను కూడా భారీ సంఖ్య లో అంతర్గత బదిలీలకు కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. వీరందరూ ఉత్తర్వులు పొందిన వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.త్వరలో కార్పొరేషన్ రెవెన్యూ విభాగంకు సంబంధించిన ఆడ్మిన్ లను కూడా మార్పులు చేస్తారని సమాచారం. కార్పొరేషన్ కార్యాలయం పరిధిలో విధించిన వివిధ రకాల పన్నులలో జరిగిన అక్రమాలను వెలికితీసే పనిలో వీరి సహకారం ఉందని, ఇంటింటి సర్వే చేస్తున్నారని ,ఆయా డివిజన్ లలో మార్పు చేస్తే కొత్త ఆడ్మిన్ లకు ఏరియాలు, హద్దులు తెలియదని ప్రస్తుతం ఆ బదిలీలను నిలుపుదల చేసినట్లుగా సమాచారం. నగరం అంతా జల్లెడపట్టి సి.వి.ఎస్ వ్యాల్యూతో సరిచేసి కార్పొరేషన్ కు రావాల్సిన వాస్తవిక ఆదాయమును చేకూర్చిన తరువాతనే ఆడ్మిన్ లకు భారీ బదిలీలు ఉన్నట్లు తెలిసింది. కార్పొరేషన్ కమిషనర్ తీసుకునే నిర్ణయాలను నగర ప్రజలు హర్షిస్తున్నట్లు బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

## తుమ్మలపెంటలో విద్యార్థులతో హోరెత్తిన మెగాపేరెంట్



**కావలి, డిసెంబర్07 ప్రభాతవార్త** తుమ్మలపెంట గరుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులతో మెగాపేరెంట్-టీచర్ మీటింగ్ హోరెత్తింది. శనివారం కావలిరూరల్ మండలం తుమ్మలపెంట గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. గురుకుల బాలికల విద్యార్థులు కోలాటనృత్యాలతో ఎమ్మెల్యేకు అపూర్వస్వాగతం పలికారు. పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవి, విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మత్తు జోలికి వెళ్లి భవిష్యత్తు పాడు చేసుకోవద్దు



**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 7, ప్రభాతవార్త :** విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల వద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ సూచించారు. స్థానిక ధనలక్ష్మీపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు స్నేహాలతో సరదాగా ప్రారంభించిన మాదక ద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్ ను నాశనం చేస్తుందని హెచ్చరించారు. తమ పరిసరాలలో గంజాయి క్రయ, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తల్లి, తండ్రి, గురువులు చెప్పిన మంచి మాటలను విద్యార్థులు శ్రద్ధగా విని, పాటించాలని, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని విద్యార్థులకు ఎస్పీ హితవు పలికారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమ్మేళన సమావేశాలు నిర్వహించడంతో, పిల్లల స్థితిగతుల తెలుసుకొని, వారి భవిష్యత్ మార్పునకు మంచి అవకాశం ఉంటుందన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ పోలీసు అధికారులతో నేడు నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంత క్రితం డ్రగ్స్ వద్దు బ్రో" అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను, ఆరోగ్య సమస్యలను గురించి తెలియజేసి, ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్ లను ఆవిష్కరించి, నినాదాలు చేయించారు. వీటితో పాటు సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, మహిళా భద్రత, రోడ్డు భద్రత మరియు ఇంటి భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ గిరిధర్ సింగ్, ఎస్బి డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ డిఎస్ఆర్ గట్టమనేని శ్రీనివాసరావు, ఎస్‌బి సీఐ వెంకటేశ్వరరావు, నెల్లూరు రూరల్ సిఐ వేణు, విద్యాకమిటీ చైర్మెన్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విరాళాలు అందజేయాలి




**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** ఆయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని మొదటి విరాళమును కలెక్టర్ శనివారం హుండీలో వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ క్యాడెట్లు పతాక దినోత్సవం స్టిక్కర్ను కలెక్టర్ షర్టుకు అలంకరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్సిసి క్యాడెట్లుతో ముచ్చటించారు .అనంతరం కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం 1949లో ప్రారంభించబడిందని అలాగే ఫ్లాగ్ పండు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్స్ సర్వీస్ మెన్, క్షతగాత్రులైన సోల్జర్స్ కోసం ఈ ఫండ్ వాడటం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. గత ఏడాది జిల్లాలో ఎక్కువ మొత్తంలో ఫ్లాగ్ ఫండ్ సమకూరిందని, అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతిలో ప్రతి ఒక్కరూ అందజేయాలన్నారు. గత ఏడాది విద్యాసంస్థలు ,మెప్మా డిఆర్డిఎ లోని స్వయం శక్తి సంఘాల మహిళలు పెద్ద మొత్తంలో అందించారని అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా సేకరించాలన్నారు. అంతకు ముందు మాజీ సైనికులు, అధికారులు ఎన్సిసి క్యాడేట్లు నగరంలో ర్యాలీ నిర్వహించి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ అధికారి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సమూల మార్పులు



**నెల్లూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు విద్యారంగంలో సమూల మార్పులను యువ నాయకుడైన నారా లోకేష్ తీసుకొస్తున్నాడని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం వెంకటాచలం మండలం సర్వేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్‌లో రూ.29,990 కోట్లు విద్యాశాఖకు కేటాయించారని, విద్యార్థుల్లో చిన్నతనం నుంచి స్కిల్ డవలప్‌మెంట్ పెంచేందుకు రూ.1.48 కోట్లు కేటాయింపు జరిగిందన్నారు. గతంలో ఏపథకానికి చూసినా మరుగుదొడ్ల పైనా, రాళ్ల మీద, పుస్తకాల మీద ఎక్కడ పుట్టిన జగనన్న పేరు, ఫొటోలే కనిపించేవని, ఆ విధానానికి మా ప్రభుత్వం స్వస్తి పలుకుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో సేవలందించి పేరు ప్రఖ్యాతలు గడించిన వారి పేర్లు పెడుతోందని సోమిరెడ్డి తెలియజేశారు. అందులో భాగంగానే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందని వెల్లడించారు. మనుబోలు హైస్కూల్‌కు వెళ్తే రూ.73 లక్షలు ఖర్చు పెట్టినట్లు శిలాఫలకం చూశానని, ఎక్కడ చూసినా శ్లాబులో కమ్మలు కనిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. 10 శాతం పనులు కూడా చేయకుండా బిల్లులు చేసుకున్నారని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. సర్వేపల్లిలోని విద్యార్థుల వసతి గృహానికి రూ.11.44 లక్షలు, నిడిగుంటపాలెం హాస్టల్‌కు రూ.4,48 లక్షలు మంజూరు చేశామని వెల్లడించారు. మొత్తంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని హాస్టల్ కోసం రూ.1.20 కోట్లు మంజూరు చేస్తూ మంత్రి బాల వీరాంజనేయస్వామి లేఖ పంపారు. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నాడు. సర్వేపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ జూనియర్ ఏర్పాటుకు కృషి చేస్తానని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. పాఠశాలకు క్రీడా మైదానం అభివృద్ధి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు వేదిక నిర్మాణం చేపడతామని అన్నారు. నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యాశాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విద్యార్థుల జీవితాలు ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించగల శక్తి సామర్థ్యాలు మన యువ నాయకుడైన లోకేష్‌లో ఉన్నాయని సోమిరెడ్డి కొనియాడారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 10,187 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.489టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 500, పెన్నా డెల్టాకు 1500, కండలేరు వరద కాలువకు 5000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.965మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం

# విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించండి



**నెల్లూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రభుత్వ సహకారంతో వారు అద్భుతాలు సృష్టించగలరని రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నగరంలోని బీవీఎస్ గర్ల్స్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్ల మీటింగ్‌లో ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సందర్భంగా బూటాన్ సౌత్ ఏషియన్ గేమ్స్‌లో ఆటీయా పాటియా గేమ్లో విజేత అవార్డు పొందిన బీవీఎస్ విద్యార్థిని పూజిత(16) విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఈ రాష్ట్రంలో 45094 పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పేరెంట్స్ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. గత ప్రభుత్వం నాడు- నేడుతో నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. తాను టీచర్‌గా పని చేశానని, విద్యార్థుల ఐక్యూ ఎలా ఉంటుందో తనకు తెలుసన్నారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తాను 1972లో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థినని చెప్పిన మంత్రి నారాయణ.. కసితో చదివి డిగ్రీ, పీజీలో కళాశాల ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌గా తయారయ్యానని చెప్పుకొచ్చారు. మార్కులు తక్కువ వస్తే విద్యార్థిని తల్లిదండ్రులు తిట్టవద్దని ప్రోత్సాహించాలని సూచించారు. విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్దులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



**రాష్ట్రవ్యాప్తంగా 45వేలకు పైరశాలల్లో ఆత్మీయ సమావేశాలు**
**విద్యార్థుల మధ్య సమయం గడపటం సంతోషం**
**ఆత్మీయ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**నెల్లూరు,డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక బివినగర్‌లోని కేఎన్ఆర్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఎంపీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర ్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతు విద్యార్దుల తల్లిదండ్రులు, అద్యాపులు, విద్యార్దులు అందరూ ప్రజా ప్రతినిధుల సహకారంలో పాఠశాలను ప్రగతి పథంలో పయనించేలా చేయ్యాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 45వేలకు పైగా పాఠశాలల్లో తల్ ్లదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించటం జరిగిందని ఇది మార్పుకు శ్రీకారమన్నారు. పిల్లల మధ్య గడపటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎంపీగా పాఠశాలల అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తామన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్దులు బాగా చదవి ఈ పాఠశాల విజయ పరంపరను కొనసాగించాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డికి ఈ పాఠశాలకు ఎంతో అవినాభావ సంబందం ఉందని, గతంలో పాఠశాల అభివృద్ధికి రూ.3 లక్షల రూపాయాలను ఎంపీ మంజూరు చేశారని గురు ్తచేశారు. అలాగ మరే ఇతర అవసరాలు వచ్చినా ఎంపీకి తెలియజేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్ మాట్ ్లడుతు గత 15 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి చోరవతో ఈ పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో రాష్ట్ర స్థాయి ర్యాంకులను 4 సాధించయటం జరిగిందన్నారు. పెద్దలు ఈ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో కూడా మరిన్ని ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన వారికి దగ్గర ఉండి మరీ భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి వంశీరెడ్డి, రాజేష్, సమగ్రశిక్ష పిడి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత దంత వైద్య సంచార వాహనాన్ని ప్రారంభించిన వీబీఆర్

**ప్రజల వద్దకే ఉచిత నారాయణ దంత వైద్యసేవలు**



**నెల్లూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలకు ఉచిత దంత వైద్య సేవలను అందించడమే కాకుండా వారికి దంత వ్యాదులపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలచ ఎంతకు నారాయణ దంత వైద్యసేవలు అనే కార్యక్రమాన్ని చేపట్టామని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని నారాయణ మెడికల్ కళాశాలలో సంచార దంత వైద్యవాహనాన్ని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల పంటి సంబంధ వ్యాధులతో పాటు కేన్సర్ వంటి వ్యాధులు కూడా ప్రబలుతున్నాయన్నారు. ప్రాథమిక దశలోనే దంత వ్యాదులను గుర్తించి దంత చికిత్సలను అందించే లక్ష్యంతో ఈ సంచార వాహనాన్ని ప్రారంభించామన్నారు. ఈ ప్రత్యేకమైన వాహనంలో 10 మంది స్పెషలిస్టు డాక్టర్లు, డెంటల్ చైర్, ఎక్స్ మిషన్లు ఉన్నాయన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీవీ ద్వారా దంత సంరక్షణ అవగాహన కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. ప్రజల ముంగిటకే వెళ్లి స్కేలింగ్, పిప్పి పళ్లను తొలగించడం, సిమెంట్ పెట్టడం, చిన్నపాటి శస్త్ర చికిత్సలన్ని వాహనంలోనే చేస్తాడన్నారు. ఎక్స్ రే, కన్సల్టేషన్ లాంటి సేవలన్నీ ఉచితంగా చేస్తామన్నారు. మందులు మాత్రం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నారాయణ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజీనాల్డ్ మాట్లాడుతూ నెల్లూరు అర్బన్, గ్రామీణ నియోజకవర్గంలోని 180 మున్సిపల్ పాఠశాలన్నింటిలో చదువుతున్న విద్యార్థులకువ ఆరి పాఠశాలల వద్దకే వెళ్లి నారాయణ చిన్నారి చిరునవ్వు అనే పథకం ద్వారా పంటి చికిత్సలను పరీక్షలకు పూర్తిగా ఉచితంగా చేసి మందులు కూడా ఇస్తామన్నారు. ఇందుకోసం జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి అనుమతులు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ శివకుమార్, కోఆర్డినేటర్ కేవీ సునీల్ కుమార్, అరవిందరెడ్డి, ఏజీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**నాణ్యమైన విద్య ఉన్నత ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం**
**ఎమ్మెల్యే ఇంటూరి**

**ఉలవపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నందు శనివారం జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేఇక ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు, టీచర్స్‌తో కలిసి ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నేడు పేరెంట్స్‌టీచర్స్ ఆత్మీయ సమావేశం మంచి వాతావరణంలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అనుసంధానం చేసే విధంగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు విద్య చెప్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనం, పుస్తకాలు, నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. చదువు అనేది అన్నింటికంటే పెద్ద ఆస్తి, పిల్లలు భాగా చదువుకునేలా అటు టీచర్లు, ఇటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సాధించి తమ పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని కోరారు. నారా లోకేష్‌కి ఆలోచనలకు అనుగుణంగా కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని సత్కరించడం జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారి కోరిక మేరకు సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీచర్స్‌తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, మోడల్ స్కూల్ చైర్మన్ తాటితోటి ప్రభాకర్, ఎమ్మార్వో లావణ్య, ఎంపీడీఓ విజయ, గుడ్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంగారావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఇతర అధికారులు, కూటమి నేతలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలి




**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త : నేటి** బాలలను ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెటా పేరెంట్స్-టీచర్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే ఈ మెగా పేరెంట్స్-టీచర్స్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. నిపుణులు సలహాలు, సూచనలు తీసుకుని విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏం బోధిస్తున్నారు.. పిల్లలు ఏం చదువుతున్నారు అనే విషయాలను కూఆ ఇంటి దగ్గర తల్లిదండ్రులు గుర్తిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ఈసందర్భంగా ఆమె విద్యార్థులకు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో నాగసంతోష్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన ఉంటుందని, దానిని విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ఇటువంటి సమావేశాలకు తల్లిదండ్రులు హాజరై పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ప్రశ్నించి ముందుకు సాగాలన్నారు. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలవుతున్నారనే విషయాన్ని పసిగట్టి ప్రభుత్వం ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసి అందులో విద్యార్థులను ఆకర్షించే విధంగా అనేక నూతన సాంకేతిక విషయాలను పొందుపరిచారన్నారు. ఆ దిశగా మన ప్రభుత్వం కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి పాఠశాల ప్రగతి నివేదికను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నోడల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు వై. విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, చెంచులక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యతోనే ఉన్నతశిఖరాలను అధిరోహించగలం..!



**కావలి, డిసెంబర్7 ప్రభాతవార్త** విద్యతోనే ఉన్నతశిఖరాలను అధిరోహించగలమని, ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలువేసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు జిల్లాపరిషత్ పాఠశాలలో కావలి రూరల్ మండలంలోని బాలికల గురుకుల పాఠశాల, బోగోలుమండలం కప్పరాళ్లతిప్ప లోని గురుకుల పాఠశాల విద్యార్థులతో శనివారం జరిగిన మెగాపేరెంట్, టీచర్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు పూలవర్షంమధ్య స్వాగతం పలికారు. విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, గురువుల కృషితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సాధ్యమౌ తుందన్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అనుసంధానం చేయడమే మంత్రి నారా లోకేష్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సమావేశాలవల్ల విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమౌతాయన్నారు. విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదువుకుని ఎవరికాళ్లమీదవారు నిలబడి జీవితంలో అనుకున్న లక్ష్యాలను ఛేదించాలన్నారు. పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రదర్శనచూపి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు సాధించి కావలి నియోజకవర్గానికి మంచిపేరు తేవాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధిపథంలో నడపాలన్నారు. వచ్చే సంవత్సరం కావలి నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థికి తన స్వంత నిధులతో బ్యాగ్‌లు అందచేస్తానన్నారు. పాఠశాలలోని పలుసమస్యలకు ఆయన తక్షణ పరిష్కారం చూపారు. ఈ పాఠశాలలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ పి.శ్రీధర్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి జిల్లా రైతువిభాగం ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, రూరల్‌మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, బోగోలుమండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి సుధీర్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటి ఛైర్మన్లు, మెంబర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన చదువుల కోసమే ఈ వేడుకలు



కలువాయి డిసెంబర్ 7 ప్రభాతవార్త విద్యార్దులకు నాణ్యతతో కూడిన చదువులను అందిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాలను నిర్వహించడం జరిగిందని తెలుగురాయపురం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి మురళీకృష్ణ అన్నారు.శనివారం మండలంలోని అన్ని పాఠశాలతోపాటు కలువాయి బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్,మెయిన్ పాఠశాల అదే విధంగా తెలుగు రాయపురం పాఠశాల నందు పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈవిద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ప్రతి విద్యార్దికి హోలిస్టిక్ ( సమగ్రప్రగతిపత్రం) ను ప్రతి విద్యార్ది తల్లిదండ్రులకు అందించి వారి ప్రగతిని గురించి తెలియజేశారు. శుభదిన్ బోజన మద్యహ్నా బోజనం తల్లిదండ్రులు విద్యార్దులతో కలిసి సహపంక్తి బోజన ం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, తెలుగురాయపురం పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ మద్దు అమృత, ఎస్ఎంసి సభ్యులు రాంనారాయణరెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండుగ వాతవారణంలో మోగా ఆత్మీయ సమ్మేళనం



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో ఉన్న పాఠశాలలన్నింటిలో పండుగ వాతావరణంలో మెగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలకు పచ్చని తోరణాలు కట్టి,రంగవల్లులు తీర్చిదిద్దారు. రేబాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫణేంద్ర నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ లఘంతోటి బాగ్య లక్ష్మీ,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల రిటైడ్ ఉపాధ్యాయుడు యానాదయ్యను సన్మానించారు. ఈ సందర్బంగా అతిధులు మాట్లాదుతు విద్యార్దుల భవిష్యత్తు,పాఠశాల అభివృద్ధిపై చర్చించడానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు .ఇటువంటి సమస్యల వల్ల పాఠశాల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్దులను పాఠశాలకు పంపించి చేతులు దులుపోపుకూడదని వారి పట్ల ఎప్పటికప్పుడు శ్రద్ద వహించాలని అన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌళిక వసతుల గురించి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు పాఠశాల కమీటి ఛైర్మన్ హరిబాబు, నాయకులు టెంకాయల సుధాకర్, లఘంతోటి మస్తానయ్య, వార్డు మెంబర్లు హరిప్రసాద్‌రెడ్డి, అన్వర్‌బాషా, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## పండువ వాతావరణంలో గురుకుల పాఠశాలలో ఆత్మీయ సమావేశం



సంగం డిసెంబర్ 7 ప్రభాతవార్త గురుకుల పాఠశాలలో తల్లిదం డ్రులు ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణంలో జరిగిం ది.ఈకార్క్రమానికి ముఖ్య అతిధులుగా ప్రత్యేకాధికారి రమేష్‌నాయుడు, తహ సిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఓ సాలిట్, సిఐ వేమారెడ్డి ,వేమామల్లికార్జున తదితరులు పాల్గోన్నారు.ముఖ్య అతిధులకు విద్యార్దులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్దులకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే సంగం హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తరుణవాయి,గాందీజ నసంఘం, దువ్వూ రు,అన్నారెడ్డిపాళెం పలు గ్రామాలలో పండుగ వాతావరణంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఉపాధ్యాయులు,విద్యార్దులతల్లిదండ్రులు పాల్గోన్నారు.

## సత్యనారాయణ కుమార్తె వైద్యఖర్చులకు 2లక్షలు ఇచ్చిన తటవర్తి



కావలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త కావలినివాసి గునుపూడి సత్యనారాయణ కుమార్తె అనారోగ్యంతో నెల్లూరు నారాయణ వైద్యశాలలో చికిత్సపొందుతుంది. ఈ విషయం తెలుసుకుని కావలి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ శనివారం నెల్లూరులోని వైద్యశాలకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఆ అమ్మాయిని పరామర్శించారు. 2 లక్షల రూపాయలు ఆర్ధికసహాయం అందచేశారు. కుటుంబసభ్యులకు తాను అండగా ఉంటానని భరోసాఇచ్చి ధైర్యంచెప్పారు. మరలా ఏదైనా సహాయం కావాలంటే తనను సంప్రదించాలని తటవర్తి రమేష్ తెలిపారు. కుటుంబసభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట ఆర్యవైశ్యసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రీజినల్ పాలీ టెక్‌ఫెస్ట్ ఘనంగా ముగింపు వేడుకలు



**కావలిరూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కావలి రూరల్ మండల రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నెల్లూరు రీజియన్ పాలీటెక్‌ఫెస్ట్ 2024 ముగింపువేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి కావలి డిఎస్పీ శ్రీధర్ టెక్‌ఫెస్ట్‌ను సందర్శించి డిప్లొమా విద్యార్థుల కృషిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగశేషయ్య, ఇండోసాల్ ప్రైలిమిటెడ్ డిప్యూటి జనరల్ మేనేజర్ రంగారెడ్డి, రామాయపట్నంపోర్టు ప్రాజెక్ట్ మేనేజర్ చేవూరు శేషుకుమార్, స్టేట్‌బోర్డ్‌ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటి సెక్రటరీ ఏ.రవికుమార్, గన్నవరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల హెడ్ ఆఫ్ జనరల్ సెక్షన్ డాక్టర్ బెహ్రా శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ టెక్‌ఫెస్ట్‌లను దాదాపు ఎనిమిది వందల మంది హైస్కూల్ విద్యార్థులు, ఇతర సందర్శకులు సందర్శించడం జరిగింది. నెల్లూరు గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించి 25వేల రూపాయల నగదు బహుమతిని గెలుపొందడం జరిగింది. రెండవ బహుమతి కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 10వేల రూపాయలు నగదు బహుమతిని గెలుపొందడం జరిగింది. 20 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుశీల్‌కుమార్‌ప్రియ టెక్‌ఫెస్ట్ వేడుకలను ప్రారంభించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి, అధికారులకు, స్థానిక నాయకులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ టెక్‌ఫెస్ట్ విజయానికి శాఖాధిపతులు, అధ్యాపకులు, కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల యొక్క విశేషకృషి అని ప్రిన్సిపాల్ కొనియాడారు.

## తల్లిదండ్రుల సమావేశం విజయవంతం



ఉదయగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల సమావేశం శనివారం షబ్బీర్ కాలనీ ఉర్దూ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారి అభిప్రాయాలు పాఠశాల అభివృద్ధికి చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. అదే విధంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాబు ప్రధానోపా ధ్యాయులు లియాఖత్, సహ ఉపాధ్యాయుడు మున్నా, విద్యార్థుల తల్లిదండ్రులు వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటరావు పాల్గొన్నారు.

## జేసీబీ ఓనర్‌పై దాడి



**ఉదయగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త** ఉదయగిరికి చెందిన కర్నాటి నారాయణరెడ్డి అనే జేసీబీ ఓనర్‌పై శనివారం కుందురి రామానాయుడు అనే మరో జేసీబీ ఓనర్ ఇనుప బోర్డుతో దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలు అయిన నారాయణరెడ్డిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గతంలో కూడా తనపై దాడికి పాల్పడ్డాడని ప్రస్తుతం అతను చంపాలన్న ఉద్దేశంతోనే ఇనుప వస్తువుతో తనపై దాడి చేశాడని బాధితుడు తెలిపారు. ఈ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందించిన వైద్యులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు బాధితుడి దగ్గర ఫిర్యాదు నమోదు చేసుకున్నారు.

## ఉదయగిరిలో నిలిచిపోయిన పార్సెల్ సర్వీసులు



**ఉదయగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని సబ్ పోస్టాఫీసులో పార్సెల్ సర్వీసు సేవలు నిలిచిపోయాయి. ఇతర ప్రాంతాలకు పార్సెల్ పంపించే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. గత నెల 28న పార్సెల్ సర్వీస్ ఉపయోగించే స్కానర్, సిస్టం చెడిపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని సిబ్బంది తెలిపారు. దీంతో చేసేది ఏమి లేక దుత్తలూరు, నందిపాడు పలు ప్రాంతాలకు వ్యయ ప్రయాసలతో వెళ్లి పార్సెల్‌లను బుక్ చేసుకుంటున్నామని పలువురు వాపోయారు.

## కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు),డిసెంబరు7ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అబిషేకం,గోపూజ,పూలాంగి సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 9.30 లకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో కళ్యాణమహోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోఛ్చారణలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన వసతి,దర్శనం, బోజన, ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,పులగల నరసింహ తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం



**మర్రిపాడు, డిసెంబర్7, ప్రభాతవార్త:** మండలంలోని పెంగృపాడు పాఠశాలలో శనివారం స్కూల్ పేరెంట్స్ ,టచర్స్ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు పాపి శెట్టి వెంకటేశ్వర్లు (చిన్న) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చిన్న మాటాడుతూ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విద్యావిధానంలో మార్పు తెచ్చేందుకు ఈకార్యక్రమాలను నిర్వహించారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య మంచి అనుబంధాలను ఏర్పరచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ చెవుల ప్రణవి శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్స్, ప్లేట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డబ్బుగొట్టు నాగరాజ్ యాదవ్, టిడిపి నాయకులు డబ్బుకొట్టు తిరుపతయ్య యాదవ్, స్కూల్ చైర్మెన్ చెవుల వెంకటరత్నం యాదవ్ , పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, విద్యార్థులతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వియస్‌యు యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్‌మీట్ ఫలితాలు



**కావలిరూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కావలి జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలో శనివారం విక్రమసింహపురి యూనివర్సిటీ అంతర్‌కళాశాలల అథ్లెటిక్‌మీట్ ఫలితాలను తెలియచేయడం జరిగింది. ఈ పోటీలలో జవహర్‌భారతి డిగ్రీ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి యం.మహేష్‌బాబు 18పాయింట్లతో మెన్ ఇండివిద్యూవల్ ఛాంపియన్‌ను కైవసం చేసుకోవడం జరిగింది. అదే కళాశాలకు చెందిన మొదటిసంవత్సరం విద్యార్థి వాయిల అపర్ణ 25 పాయింట్లతో ఉమెన్ ఇండివిద్యూవల్ ఛాంపియన్‌ను కైవసం చేసుకోవడం జరిగింది. ఓవరాల్ పురుషుల స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 80 పాయింట్లతో మరియు 53 పాయింట్లతో మహిళల ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ జవహర్‌భారతి డిగ్రీకళాశాల సాధించడం జరిగింది. వీటితోపాటు పురుషులు గేమ్స్ ఛాంపియన్‌షిప్ 105 పాయింట్లతో మరియు మహిళాగేమ్స్ ఛాంపియన్‌షిప్ 60 పాయింట్లతో, జవహర్‌భారతి డిగ్రీకళాశాల విక్రమసింహపురి యూనివర్సిటీ స్పోర్ట్స్ మరియు గేమ్స్‌లలో అందించే 4 ఛాంపియన్‌షిప్‌లను ఈ సంవత్సరం డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సాధించి అగ్రస్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను, క్రీడాపోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ప్రసాద్‌రెడ్డిలను విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డిలు అబినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడుస్వయం ఉపాధికోర్సుల డైరక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 42వ డివిజన్ వైసిపి నాయకులతో చంద్రశేఖర్ రెడ్డి భేటీ



నెల్లూరు రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త నెల్లూరు రాంజీ నగర్‌లోని వైసీపీ సిటీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 42 డివిజన్ వైసీపీ ముఖ్య నాయకులు అబ్దుల్ మస్తాన్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అందరం సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మన పైన ఉందని వారికి తెలిపారు.

## వేదగిరిపై అఖండ గోవింద నామ సంకీర్తన



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీ వేదగిరి లక్ష్మినరసింహస్వామి ఆలయం నందు శనివారం గురు పాధుఖ పీఠం నెల్లూరు వారిచే 24 గంటలు అఖండ గోవింద నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులుచే గణపతి పూజ, జ్యోతి ప్రజ్వలన అనంతరం బృందం వారిచే హనుమాన్ చాలీసాతో ప్రారంభం అయ్యి అఖండ గోవింద నామ సంకీర్తన కార్యక్రమం కొనసాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి గురు పాధుఖ పీఠం బృందంని అబినందించికి స్వామి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదములు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ గోదాదేవి భజనామండలి మహిళలచే ఏర్పాటు చేసిన కోలాటం భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆల య సిబ్బంది పర్యవేక్షించారు.

## వలేటివారిపాలెంలో పాఠశాల సమావేశం




**వలేటివారిపాలెం డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండలంలోని వలేటివారిపాలెం హైస్కూలులో హెడ్మాష్టర్ కమలకుమార్ అధ్యక్షతన పేరెంట్స్ టీచర్సు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులుతోపాటు పీడీ ఐజాక్ పాల్గొన్నారు.అదేవిధంగా బండివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ టీచర్సు సమావేశం నిర్వహించారు.తల్లి దండ్రుల తోపాటు చైర్మన్ చల్లా హనుమంతరావు సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్దుల భోధనాభ్యసన తీరుతెన్నుల గురించి పలువురు తల్లిదండ్రులు ఉపా ద్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పలువురు గ్రామస్తులు విద్యార్దులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి



బిట్రగుంట డిసెంబర్ 7 ప్రభాతవార్త విద్యార్థి దశ నుంచే తన లక్ష్యం కోసం పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప వద్ద కల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి ఒక పండగ వాతావరణం లో సమావేశాలు నిర్వహిస్తున్న నిర్వహించారు ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశాన్ని గురించి ఆయన వివరిస్తూ తల్లిదండ్రులు వారి ఇళ్లల్లోపిల్లలు ఏ విధంగా ఉన్నారో పాఠశాల వద్ద గురువుల వద్ద ఏ విధంగా శిక్షణ పొందుతున్నారు అని తెలుసుకోవడమే ఈ కార్యక్రమఏర్పాటు అనిచెప్పారు.ప్రతి ఒక్కరు సమాజంలో కానీ పాఠశాలలో కానీ నిరంతర విద్యార్థి అని అన్నారు. కౌమార దశ నుంచే ప్రతి విద్యార్థిని పోటీ తత్వం పెంచుకొని లక్ష్యం కోసం కష్టపడితే 25 సంవత్సరాల తర్వాత వారి 50 సంవత్సరాల జీవితం సంతోషకరంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థిని ఒక మంచి మిత్రుని సంపాదించుకోవాలని కష్టం వచ్చినా,చెడుద్రోవ పట్టకుండా మంచి మార్గంలోకి తీసుకు వెళ్లే వారిని ఎంపికచేసుకోవాలన్నారు.. తల్లిదండ్రులు కూడా తనతో పాఠశాలనే సందర్శించి వారి పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారో వారి క్రమశిక్షణ ఏ విధంగా ఉందో తమ వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు సహకారం తో విద్యా బోధన, క్రమశిక్షణ నేర్పుతున్నమ్మన్నారు. అంతకుముందు ఏంఎల్ ఏ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. వివిధ స్టాల్స్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు, వివిధ పోటీలలో గెలుపొందిన పేరెంట్స్ కు ఎమ్ ఎల్ ఏ బహుమతులు అందచేశారు.ఆత్మీయసమావేశానికి హాజరైన ఎమ్ ఎల్ ఏ కు పాఠశాల సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కావలి రూరల్ సీఐ పాపారావు, ఎమ్ ఈ ఓ లు నరసింహారావు, జయమ్మ,మండల టీడీపీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాలేపాటి నాగేశ్వరావు, ఎల్. సుధీర్ బాబు పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10న సబ్‌జూనియర్స్ ఆర్చరీ జట్ల ఎంపికలు

నెల్లూరు,డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య ఈనెల 23నుండి రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న రాష్ట్ర 41వ ఎన్‌టిపిసి సబ్‌జూనియర్ ఇండియన్ రౌండ్,రికర్వ్‌రౌండ్,కాంఫౌండు రౌండ్స్‌బాలబాలికల ఆర్చరీ చాంఫియన్ షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా ఆర్చరీ జట్ల ఎంపికలను ఈనెల 10న నగరంలోని స్దానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్నామని జిల్లాఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు శ్రీహర్ష, పావురాల వేణులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ ఉదయం 9 గంటల నుండి జరుగనున్న ఈ ఎంపికల్లో పాల్గొన దలచిన వారువారి ఒరిజినల్ ధృవ పత్రాలతో హాజరు కావాలని,మరిన్ని వివరాలకు 9441955334కు సంప్రదించాలని వారు కోరారు.

## నూతన వ్యాపారాలపై దృష్టి సారించాలి



కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త : కోవూరు మండల పరిధిలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్టార్ట్ యువర్ బిజినెస్ శిక్షణ కార్యక్రమం శనివారం వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ దెవల ప్‌మెంట్ డీఎస్‌డీవో అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్దతులపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అవగాహన చేసుకుని కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా సి. సంగమేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు తీసుకుని నూతన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్‌రెడ్డి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మహేష్‌లు పలు సూచనలు చేశారు.

## విద్యాకమిటీ చైర్మన్‌లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లుగా ఉన్న వారు వారానికి ఒకసారి అయినా పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరులోని బాలికోన్నత పాఠశాల ఆవరణంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను ప్రతి రెండు నెలలకు ఒకసారి అయినా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివలన విద్యార్థులకు కూడా పాఠశాల పట్ల ఒక బాధ్యత ఉంటుందన్నారు. బాలికోన్నత పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి జిల్లా పరిషత్ ద్వారా రూ. 10 లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, త్వరలో ఆ నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల యోగక్షేమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థుల కోరిక మేరకు హామీ ఇచ్చారు. ప్రతిభవంతులైన విద్యార్థులకు వీపీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వై. విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సంక్షేమాధికారులు లక్ష్మి , పద్మ, సుప్రజ, జ్యోతిరాణి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నోడల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు వై. విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, తదితరులు ఉన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**కోవూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త** ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోవూరు మండలం కోనమ్మ తోట ప్రాంతంలో శనివారం సాయింత్రం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు ఈప్రాంతానికి చెందిన వెంకటరమణ శిరిషా దంపతులతో నివశిస్తున్నారు. వెంకటరమణ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపద్యంలో శనివారం శిరిషా ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు సంఘటనా స్దలాన్ని కోవూరు ఎస్ఐ రంగనాద్ గౌడ్ పరిశీలించారు. ఈమేరకు మృతదేహాన్ని కోవూరు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దొడ్ల కొదండరామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పోలంరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి తండ్రి దొడ్ల నరసింహారెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొని మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎన్వరాన్మెంట్ మేనేజ్మంట్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బుచ్చిరెడ్డి పాలెంకి వచ్చి దొడ్ల కోదండరామిరెడ్డి మాజీ ఎంపిపి దొడ్ల విజయలక్ష్మీని పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో చెముకుల కృష్ణ చైతన్య, నెల్లూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, బండ్ల కోండయ్య, వెంకటేశ్వర్లురెడ్డి పలువురు మైనార్టీనాయకులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**వరికుంటపాడు,డిసెంబర్ 7,ప్రభాతవార్త** : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసేలా నాణ్యమైన విద్యను అందించాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందులో భాగంగానే శనివారం మెగా పేరెంట్ -టీచర్స్‌డేను నిర్వహించినట్లు వక్తలు కొనియాడారు. మండలంలోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ దేను ఘనంగా నిర్వహించారు. పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ అనుకొని అధిలా హాజరై విద్యార్ధుల తల్లులు వేసిన రంగవళ్లులను వీక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు,మండల నేతలతో పాఠశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూధన్ రావు,జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర,వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, టిడిపి నేత నాదెండ్ల రాజేంద్ర ,ముజ్జే లక్ష్మినారాయణ,విద్యాకమీటి చైర్మన్ నాయబ్ రసూల్ ,ప్రధానోపాధ్యాయులు చలపతి తదితరులు పాల్గొన్నారు. గువ్వాడి ఎంపియూపి పాంశాలలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో పేరెంట్స్ – టీచర్స్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రత్యేకాధికారి శివకుమార్ ,సర్పంచ్ శేషం నాగభూషణం విద్యార్ధుల ప్రోగ్రేస్ రీపోర్టులను అందజేశారు. అలాగే జి. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జానీ ప్రత్యేకాధికారి మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం



**అల్లూరు డిసెంబర్ 7. ప్రభాత వార్త:** అల్లూరు ఎంపీయుపీ స్కూల్. (బోర్డు స్కూల్) నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో తల్లి దండ్రులు విద్యార్థులు ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ఇంటి వద్ద ఫోను. టీవీ చూడటం తగ్గించి చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. అధ్యాపక సిబ్బంది. విద్యార్థులు తల్లిదండ్రు లు తెలుగుదేశం నాయకులుపాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వపాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహిం చారు.

## పండుగ వాతావరణంలో మెగా ఆత్మీయ సమావేశం



**సీతారామపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త** విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని ధ్యేయంతో ప్రభుత్వం అభివృద్దికి కృషి చేస్తుందని ఎంఇఓ షేక్,మస్తాన్‌వలి అన్నారు. శనివారం మండలంలో ఉన్న 40 పాఠశాలలో మెగా పేరెంట్స్ అండర్ టీచర్స్‌డేను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి పాఠశాలలోను విద్యార్ధిని విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సహంగా అనే కార్యక్రమాలలో చురుకగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయు బృందంతోపాటు విద్యార్ధులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు సంబంధించిన ప్రోగ్రస్ రిపోర్టలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాల్గొన్నా ఎంపిడిఓ బాస్కర్‌రావు మాట్లాడుతు విద్యమాత్రం మానవతా విలువలు సంస్కారం నేర్పిస్తుందని తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తుందని అన్నారు. ఎప్పటికి నడవడిక మారకుండా విద్యార్ధులు ఉండేలా నేర్పేతత్వం ఒక్క విద్యతోనే సాధ్యమౌతుందని అన్నారు.

## టిడిపినేత వాయిల పొట్టెయ్యకు అండగా ఉంటాం..! ఎమ్మెల్యే



**కావలి, డిసెబర్7 ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యుడు వాయిల పొట్టెయ్యకు అండగా ఉంటామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు. కావలిరూరల్ మండలం తుమ్మలపెంటకు చెందిన పొట్టెయ్య ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి టిడిపినేతలతో శనివారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అగ్నికి ఆహుతైన నివాసప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. బాధితుడికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కావలిరూరల్ మండల అద్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చాభాయి కుటుంబాన్ని పరామర్శించిన పోలంరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో తెలుగుదేశం మైనార్టీ నాయకులు బచ్చాభాయి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఎన్వరాన్మెంట్ మేనేజ్మంట్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వారి కుటుంబసభ్యులు షబ్బీర్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు షేక్.పర్వీనాను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు చెముకుల కృష్ణ చైతన్య మైనార్టీనాయకులు షబ్బీర్, బాబు,సుభాని, రియాజ్, రహమత్, ఉస్మాన్, షఫి, బండ్ల కొండయ్య, ప్రభాకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో మెగా ఆత్మీయ సమావేశం



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త** తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మెగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. నారాయణపురం పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం అయింది. ఈకార్యక్రమానికి పేరెంట్స్,ఎస్ఎంసి సభ్యులు, దాతలు, పూర్వ విద్యార్ధులు,పొదుపు సంఘాల మహిళలు హాజరు అయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు సెట్నెల్ సిఈవో నాగేశ్వరరావు సమావేశం జరిగిన రీతిని, విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. అలాగే కార్యక్రమంలో లింబో సినిమా డైరక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్ఎంసి కమీటి సభ్యుల తీరు ప్రశంసనీయమని అన్నారు. కవి,రచయిత, డైరక్టర్,డాక్టర్ మురళీమోహన్‌రాజు మాట్లాడుతు ఈ పాఠశాలతో ఎంతో అనుభవం ఉందని ఈ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతల సహకారం తీసుకుంటు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చీదరాల చెన్నయ్య నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం ఎస్ఎంసి చైర్మణ గోవర్దన్ మాట్లాడుతు అభివృద్ధికి సహాయ పడిన 15 మంది దాతలు,పూర్వ విద్యార్ధులకు పాఠశాల నిర్మించడానికి స్ధలాన్ని దానం ఇచ్చిన వారికి సన్మానం చేయిడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో సుమారు వంద మందికి బోజనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నెహ్రు యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడుతు పర్యావరణాన్ని కాపడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టీచర్ కల్పన,పేరెంట్స్ కమీటి సభ్యులు, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టైం స్కేల్ ఎన్.ఎమ్.ఆర్. సిబ్బందికి రెగ్యులర్ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ

**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో టైం స్కేల్ ఎన్.ఎం.ఆర్. లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు సిబ్బందికి రెగ్యులర్ పోస్టింగ్ హోదా కల్పిస్తూ జీవో నెంబర్ 212 ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. సదరు ఉత్తర్వుల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ జంషీద్ అహ్మద్, వేణుగోపాలరావు, సుధాకర్ రెడ్డి, యం.అజంత, గౌస్ బాషా లకు ఇంజినీరింగ్ విభాగము నందు రెగ్యులర్ పోస్టింగులు ఇస్తూ నగరపాలక సంస్థ కమిషనర్ యం.సూర్యతేజ ఉత్తర్వులు జారీ చేసినారు.

## ముగ్గుల పోటీల్లో.. పోటీలు పడిన తల్లులు



కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్న తల్లులు ముగ్గులు వేయడంలో పోటీలు పడ్డారు. ఈ వేడుకలను ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలను గుర్తు చేసుకునేలా అరటి చెట్లు, మామిడి తోరణాలు కట్టి రంగవల్లులు తీర్చిదిద్దే పనిలో తల్లులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన తల్లులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి బహుమతులు పంపిణీ చేసి వారిని ఉత్సాహపరిచారు. పాఠశాల ఉపాధ్యాయినులు , తల్లులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :** కళాశాలలో విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు సైతం నూతన సాంకేతిక భద్రతలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న అధ్యాపక అవగాహన సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా అధ్యాపకులకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ యొక్క ప్రాముఖ్యత, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ టి.ఎల్ఎన్ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మురళీదాస్, సమన్వయకర్తలుగా కె. వెంకట రవీంద్ర, వినయ్‌కుమార్‌లు వ్యవహరించారు.

## కలిచేడులో మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశం



**సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామ పంచాయతీ పరిధిలో ఎంఎంఎల్‌డబ్ల్యూ స్కూల్ ఆవరణలో మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశం అధికారులు శనివారం నిర్వహించారు. ఈ క్యాక్రమానికి ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, గ్రామ సర్పంచ్ సురేష్‌బాబు పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజా సర్వజ్ఞ యాచేంద్ర కుమార్ రూ.4లక్షల సొంత నిధులతో విద్యార్థుల కొరకు నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి- మండల ప్రత్యేకాధికారి



**సైదాపురం, డిసెంబర్ 7 , ప్రభాతవార్త** సైదాపురం మండలంలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేకాధికారిణి డి.వసుమతి తెలిపారు. మండల పరిధిలోని కొమ్మిపాడు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలను, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్, మండల వ్యవసాయాధికారిణి హైమావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగల ఆత్మీయ తల్లిదండ్రుల సమావేశం




**కొడవలూరు(విడవలూరు), డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండలం మిక్కిలింపేట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశానికి స్థానిక సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయిలకు ఒక ఎదగాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఆటపాటలతో పాటు మంచి భవిష్యత్తు ఉన్న చదువును కూడా బోధించాలన్నారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారిఅంకయ్య,పంచాయతీకార్యదర్శి శ్రీలత,ఉపాధ్యాయులుతిరుపాలు, సిఆర్పి దయాకర్, టిడిపి నాయకులు కొడూరు సుధాకర్‌రెడ్డి,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంది : ఎంపీడీవో



**విడవలూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండల కేంద్రం జడ్పీ హైస్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని సొంత బిడ్డల ఆదరించి నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుల పట్ల కొంత సమయం కేటాయించి బాధ్యత ఉందన్నారు. అదేవిధంగా ఊటుకూరు, ముదివర్తి,జడ్పీ హైస్కూల్లో వీరారెడ్డిపాలెం, విడవలూరు హరిజనవాడ, మెయిన్ పాఠశాలలో కూడా ఆత్మీయ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. టిడిపి నాయకులు సత్యవోలు సత్యం రెడ్డి, చెముకుల శ్రీనివాసులు,పాశం శ్రీహరిరెడ్డి,చెముకుల కృష్ణ, ఎంఈఓ నాగపద్మ, ప్రధానోపాధ్యాయులు రమేష్, కుమార్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వరమ్మ, మధుసూదన్ రావు,సర్పంచ్ శేషమ్మ, చైర్మన్ సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, నోడల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస మూర్తి,హరి ప్రసాద్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేముల కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండలం కొత్త వంగల్లు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు వేముల బుర్రయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి , నెల్లూరు డీసీఎంస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు శనివారం స్థానిక వైస్సార్సీపీ నాయకులతో కలిసి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతినితెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## ఇనమడుగులో పూరిల్లు దగ్ధం



కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ కొత్త దళితవాడ ప్రాంతంలోని గిరిజన కాలనీలో నివశిస్తున్న కుందుకూరు సురేష్ ఇల్లు శనివారం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సతీష్ భార్య వనమ్మ ఇంట్లో వంటచేస్తున్న సమయం లో ప్రమాదవశాత్తు పూరిల్లుకు నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. గ్రామ రెవెన్యూ అధికారి హరికృష్ణ సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ఈ సంఘటనలో సుమారు రూ. లక్షకు పైగా ఆస్తినష్టం జరిగిందని సురేష్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు బాధితుల కథనం విని సమాచారాన్ని కోవూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## పండుగ వాతావరణంలో పేరెంట్స్, టీచర్ల సమావేశం



**సైదాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఉన్న 86 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశం ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ ఆధ్వర్యంలో ఓ పండుగ వాతావరణంలో శనివారం అధికారులు నిర్వహించారు. ప్రతి పాఠశాలల్లో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థినీ, విద్యార్థులపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి విద్యార్థి యొక్క ఫోగ్రెస్ కార్డు, వారి నడవడికపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు ప్రతి పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్లపూడి, గోకుల బృందావనం గ్రామంలో జరుగుతున్న సమావేశాలను మండల ప్రత్యేక అధికారిణి డి.వసుమతి, ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ సందర్శించారు. మర్లపూడి గ్రామంలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను వారు అందించారు. మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మా గ్రామంలో మైనింగ్ తవ్వకాలు వద్దే వద్దు

వరికుంటపాడు,డిసెంబర్ 7,ప్రభాతవార్త : మా గ్రామ సమీపంలో ఉన్న కొండలో మైనింగ్ తవ్వకాలు ఎట్టి పరిస్థితుల్లోను చేపట్టవద్దంటూ వరికుంటపాడు పంచాయతీలోని జంగంరెడ్డిపల్లి వాసులు అధికారులకు తేల్చి చెప్పారు. శనివారం జంగంరెడ్డిపల్లి,భాస్కరాపురం గ్రామంలో తహశీల్దార్ హేమంత్ కుమార్,ఎస్సై రఘునాథ్ లు పర్యటించి గ్రామ సమీపంలో ఉన్న కొండలో మైనింగ్ శాంపిల్ సేకరించేందుకు సహకరించాలంటూ గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నించారు. అయితే గ్రామస్తులు ముక్తకంఠంతో మైనింగ్ తవ్వకాలు జరిపేందుకు ఎట్టి పరిస్థితుల్లోను ఒప్పుకోమని ,అసలు అక్కడే మైనింగ్ తవ్వకాలు వద్దే వద్దు అని అధికారులతో పాటు వ్యాపారస్తులకు తేల్చి చెప్పారు. గ్రామస్తులందరూ ఒకే మాటపై ఉండడంతో అధికారులు వెనుతిరిగారు.

## మాలకొండ ఆదాయం రూ.7.8లక్షలు

**వలేటివారిపాలెం డిశంబరు 7, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమా ల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.7,81,388ల మేర ఆదాయం సమకూ రింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సంద ర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,400లు, కుం కుమార్చన పూజలద్వారా రూ.21,960లు,వివాహాల నిర్వహణవలన రూ. 6,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.30,450లు,వాహనపూజల వలన రూ.2,400 లు, ప్రత్యేకదర్శనం రూ.2,21,100లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.420లు,రూముల అద్దెలు రూ.32,410లు,కవర్లు అమ్మకం వలన రూ.6,300లు,అన్నదానం నిమిత్తం రూ.2,19,587లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,06,745లు విరాళాలు 26,616లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## పేరెంట్స్ ,టీచర్స్ ఆత్మీయ సమావేశం




**చేజర్ల డిసెంబర్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్ టీచర్లు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారిగా జిల్లా డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి హాజరైయ్యారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన, క్రీడలు,మౌలిక వసతులు అన్నీ బాగున్నాయా లేదా అని విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డొక్కా సీతమ్మ మద్యహ్నా బోజనం పథకం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఆర్డిఏ పిడి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాల క్వాలిపై టీచర్లతో విద్యార్దులకు విద్యాబోదన అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్దాయి విద్యాబోధన మౌలిక వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాలలోఏ విద్యార్దులకు క్రడీలు నిర్వహించారు. పేరెంట్స్, విద్యార్దులు ఉపాధ్యాయులు మద్యహ్నం జోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీ, నర్సారెడ్డి, ఎంపిడిఒ విజయలలితా, పాంశాల ప్రదానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యాకమీటి చైర్మన్‌లు తల్లిదండ్రులు , విద్యార్దులు పాల్గోన్నారు.

## కండలేరులో 54,896 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),డిసెంబరు7ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయానికి54,896 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 2000 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 900 క్యూసెక్కుల చోప్పున మొత్తం 3400 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1665 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కులు చోప్పున మొత్తం 1795 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## విశ్వమంగళం సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో ఎన్టీఆర్ విగ్ర హం వద్ద కందుకూరు మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో నిర్మిస్తున్న విశ్వమంగళం చలనచిత్రం ప్రారంభో త్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. అనంతరం సినిమా తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర యూనిట్ వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని శాలువాతో సత్కరిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వమంగళం చిత్రంలో నటిస్తున్న నటీనటులకు ఈ చిత్రం ద్వారా మంచి ప్రజాధరణ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సిని మా నిర్మించే కందుకూరు మీడియా ఫ్యాక్టరీ వారికి ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. జబర్ధస్త్ ఫేమ్ అప్పారావు, చీదెళ్ళ వేణు, చిత్ర దర్శకుడు సల్మాన్, ఇతరులు పాల్గొన్నారు.

## పేదల బియ్యం అక్రమంగా తరలిస్తున్నవారిపై పిడి యాక్ట్ పెట్టాలి..!




కావలి, డిసెంబర్7 ప్రభాతవార్త పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నవారిపై పిడి యాక్ట్ నమోదుచేయాలని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే సోమవారంనుంచి పోరాటం చేస్తామని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది యస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్టక్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసి మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీపొట్టిశ్రీరాములు జిల్లాలో కావలి కేంద్రంగా రైస్‌మిల్లర్లు కొందరు నాలుగు నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని ఒక మాఫియాగా తయారయ్యారన్నారు. 1వతేదీనుంచి 10వ తేదీలోపల మండలానికి 3 లారీల చొప్పున రేషన్‌బియ్యం కావలి రైస్‌మిల్లర్ల గోడౌన్‌లకు చేరుకున్నాయన్నారు. ఈ రేషన్ బియ్యాన్ని పాలిష్‌పెట్టి కొత్త ప్లాస్టిక్ బ్యాగుల్లో 25 కేజీల తూకంతో తయారుచేస్తున్నారన్నారు. వీటినే ప్రభుత్వానికి తిరిగి 38రూపాయల వంతున అమ్ముతున్నారన్నారు. ఈ రేషన్ బియ్యాన్ని తరలించేందుకు పోలీస్ స్టిక్కర్లతో ఎస్కార్ట్‌గా వాహనాలను ఉపయోగిస్తున్నారన్నారు. సివిల్ సప్లై అధికారులు, పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడం, ముడుపులు అప్పజెప్పడంతో ఈ రేషన్ మాఫియా రెచ్చిపోతుందన్నారు. పేదల నోటికాడముద్దను తీసేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ మాఫియా కేజి 2 రూపాయల బియ్యాన్ని 38 రూపాయలకు అమ్ముతూ కోట్లాదిరూపాయలు సంపాదిస్తున్నారన్నారు. ఈ సంపాదనంతా అక్రమ రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి వాడుతున్నారన్నారు. ఈ రేషన్ బియ్యానికి సంబంధించి స్థానిక పెద్దనాయకుడిద్వారా కేసులు మాఫీ చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. చట్టవ్యతిరేక పనులుచేస్తూ ప్రతిలారీకి ప్రభుత్వబియ్యం అనే ఫ్లెక్సీ తగిలించుకోవడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు. టాటా ఎసి లాంటి వాహనాలకు పోలీసుస్టిక్కర్ అంటించి చట్టవ్యతిరేకంగా రేషన్‌బియ్యం లారీలు తరలిస్తున్నారన్నారు. అధికారపార్టీవారిదగ్గరే ఈ మాఫియా ఉంటూ ఆ పార్టీ నాయకులతో కలిసి తిరుగుతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేసే పోరాటానికి అందరూ మద్దతునుఇచ్చి రేషన్ మాఫియాపై పిడి యాక్ట్ పెట్టేలా అధికారులపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. పోలీసు స్టిక్కర్లతో తిరిగేవారి బండ్లను సీజ్‌చేసి పిడి యాక్ట్‌కింద స్వాధీనం చేసుకోవాలన్నారు. పేదల బియ్యాన్ని పేదలకు పంపిణీ చేసేలా చర్యలుచేపట్టాలన్నారు. సంబంధితశాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ప్రాంతంలో రేషన్‌బియ్యం తరలింపుపై కోట్లు సంపాదించి బోగోలు మండలంలో రియల్‌ఎస్టేట్‌పై ఎక్కువ ఖర్చుపెడుతున్నారని తెలిపారు. చలంచర్ల లక్ష్మయ్య, జలదంకి మాల్యాద్రి, చెరుకూరి జనార్ధన్, గంగపట్నం రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ఒక లక్ష్యాన్ని సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉంటే సులువుగా గమ్యస్థానానికి చేరవచ్చుని, కృషి , పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని సమీరా అనే మూగ, చెవిటి విద్యార్థిని నిరూపించిందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పీఆర్ఎస్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సమీరాను , ఆమె తల్లి హసీనాను ప్రత్యేకంగా శాలువా, పుష్పమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఐఆర్టీ మహేష్‌రెడ్డి ఇచ్చిన సూచనలు సలహాలను హసీనా అవగతం చేసుకుని దానిని కుమార్తె సమీరాకు అర్థమయ్యే రీతిలో వివరించి గత సంవత్సరం జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 74 శాతం మార్కులతో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిందని,ఇందుకు వారిరువురిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. వైకల్యాన్ని జయించి చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సమీరాకు ఉత్తమ విద్య ఖర్చులను వీపీఆర్ ఫౌండేషన్ భరిస్తుందని, సభాముఖంగా విద్యార్థుల కరతాలధ్వనుల మధ్య హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ పాఠశాలలో గతంలో 10వ తరగతి వరకు చదివి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రస్తుతం కొడవలూరు మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా పనిచేస్తున్న హరితను విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రమశిక్షణ, ఆత్మాభిమానంతో విద్యార్థులు జీవించడం అలవరుచుకోవాలని సూచించారు. ఇదేస్ఫూర్తిని ప్రతి విద్యార్థి దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోవూరు నోడల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు వై.విజయ,జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖఅధికారులు రహీమ్, చెంచులక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతామల్లారెడ్డి, నాయకులు బెజవాడవంశీకృష్ణారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఉన్నారు.

## మెగా తల్లిదండ్రుల సమావేశంలో ఆనం



**సంగం డిసెంబర్ 7 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని ఎంపిపి హైస్కూల్‌లో మెఘా తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు రోజా రమణి , ఉపాధ్యాయులు రమణయ్య నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రుల వద్ద నుండి పాఠశాలకు అవసరమైన మౌళిక సదుపాయాలు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఉదయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ మల్లేశ్వరీ, అంగన్‌వాడీ వాడి సిబ్బంది సుగుణమ్మ, ఉషా, ఏఎన్ఎం రాజమ్మ, ఆశావర్కర్ వాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన హోంగార్డ్స్ డిఎస్పి



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** : జిల్లా హోమ్ గార్డ్స్ విభాగానికి డిఎస్‌పిగా యన్. వెంకటరమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా యస్.పిజి. కృష్ణకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. 1991 బ్యాచ్‌లోగా ఎంపికైన ఈయన గతంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్, గుంటూరులలో విధులు నిర్వహించారు. డీఎస్పీగా హైదరాబాద్, విశాఖపట్నంలో విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుతం మంగళగిరి ఆక్టోపస్ నుండి హోంగార్డ్స్ డిఎస్పీగా జిల్లాకు విచ్చేశారు.

## నైపుణ్య కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నైపుణ్య కూలీలకు ఉపాధి కల్పించి 119 లక్షల పని దినం లక్ష్యంగా క్లస్టర్ ఏపీ డీలకు 37 మండలాల అదనపు కార్యక్రమం అధికారులకు ఈ సమీక్ష కార్యక్రమం నిర్మించడం జరిగింది. ఈ సమీక్ష కార్యక్రమంలో నెల్లూరు జిల్లా విజిలెన్స్ అధికారి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ పరిపాలన అధికారి ఏపీఓ అకౌంట్స్ ఇతర సిబ్బంది ఈ సమీక్ష కార్యక్రమానికి హాజరై అభివృద్ధి కార్యక్రమాలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పండ్ల తోటల పెంపకం గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనము పెంపొందించుటకు పల్లెవనులు గ్రామీణ ప్రాంతంలో అత్యధిక సిమెంట్ రోడ్లు ఇంకుడు గుంటలు హౌసింగ్ 90 పని దినాలు గ్రామీణ ప్రాంతాలు రైతుల సుస్థిర ఆస్తుల కల్పనలో భాగంగా పశువులు గొర్రెలు, కోళ్ల ,పెంపకం, షెడ్లు ఇతర నీటి సంరక్షణ ,పై ప్రగతి చర్చించారు.

## మంచి చదువులతో ఉన్నత స్థాయికి ఎదగాలి : తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు(విడవలూరు), డిసెంబర్ 7, ప్రభాతవార్త** మండల కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుని మంచి స్థాయికి ఎదగాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి కాయ కష్టం చేసుకుని కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి చదువులో మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. అంతకు ముందు విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతో జర ముచ్చటగా తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి కూడా ముగ్గులు వేశారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారిని వసంత కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారదిశగా మీడియేషన్ పనిచేస్తుంది



**కావలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త** సమస్యలకు పరిష్కారదిశగా మీడియే షన్ పనిచేస్తుందని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ తెలిపారు. కావలి న్యాయ వాదుల అసోసియేషన్ హాల్‌లో హైకోర్ట్ ఆదేశాలమేరకు శనివారం మీడియేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు న్యాయమూర్తి శోభ అధ్యక్షత వహించి మాట్లాడారు. కోర్టుకు వచ్చిన కక్షిదారులకు, ఇరుపార్టీలవారికి విడతల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి న్యాయవాదులు వారిమధ్య రాజీమార్గం చేయవ చ్చునన్నారు. ఈ మీడియేషన్ కార్యక్రమంలో న్యాయవాదులపాత్ర కీలకమ న్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కె.కాత్యాయని, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరుశురామ్‌లు పాల్గొన్నారు. న్యాయవాదులు రోజ్‌దార్, జి.రా జేంద్రప్రసాద్, టి.మల్లికార్జున, కెనడి, జగన్ మోహన్, సిహెచ్.సునీల్, ఐ.సాయిప్రసాద్, జె.శ్రీదేవిలుకూడా మాట్లాడారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి జయప్రకాష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెల్త్ కార్డులు పంపిణీ



**నెల్లూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త** నగరంలోని కొత్తూరు జడ్పీ హైస్కూల్‌లోని 130 మంది విద్యార్థులకు శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య చేతుల మీదుగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అక్కడ జరిగిన పేరెంట్స్ టీచర్స్ మెగా మీటింగ్లో వీటిని డీఎంహెచ్ఓ పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత ఖచ్చితంగా సబ్బుతో చేతులు శుభ్రపరుచు కోవాలన్నారు. విద్యార్థి ఆరోగ్యానికి, చురుకుదనానికి, చదువులో రాణించడానికి పోషకాహారం ముఖ్యమన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి గురువారం రక్తహీనత ఉన్నత విద్యార్థుల కోసం ఐరన్ మాత్రలు, సంవత్సరానికి రెండు దఫాలు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేస్తుందన్నారు. వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. విద్యార్థి ఆరోగ్య విషయాలను హెల్త్ కార్డులో నమోదు చేస్తారని తెలిపారు. ఇది విద్యార్థి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్యను విద్యార్థులు, తల్లిదండ్రులు సన్మానించారు. ప్రగతినగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి రావాలంటూ ఆర్టీసీ డీఎంకు ఆహ్వానం



**ఉదయగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త** రేపు ఆదివారం ఉదయగిరి పట్టణంలో ఏపీఎస్‌ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆత్మీయ సమావేశానికి రావాలంటూ ఉదయగిరి ఆర్టీసీ డీఎం ఎం.శ్రీనివాసరావుకు బీజేపీ నేతలు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీపోకుసంబంధించిన ఏమైనా సమస్యలుంటే చైర్మన్ తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బీజేపీ టీడీపీ, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం కదిరి వెంకట రంగారావు, ఉదయగిరి మండల కన్వీనర్ వెంకట స్వామి నాయుడు, సీనియర్ నాయకులు రోశయ్య, ముదుమాల రమేష్‌రెడ్డి, మెంట రమేష్, సుబ్బరాజన్న, ఫాజహాన్, గట్టిపోయిన వెంకటేషులు, మేకపాటి మాల్యాద్రి నాయుడు, లెక్కమనేని రాజేష్ నాయుడు పాల్గొన్నారు.

## పిల్లల చదువును నిరంతరం పర్యవేక్షించాలి : ఎమ్మెల్యే



**వింజమూరు,డిసెంబర్7,ప్రభాతవార్త:** పిల్లల చదువును తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షిస్తూ చెడువ్యసనాలకు బానిసకాకుండా చూసే బాధ్యత తల్లి దండ్రులపై ఉందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం మెగా పేరెం ట్స్, టీచర్స్ సమావేశం సందర్భంగా వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్కూల్ ప్రధాన గేట్ నుండి పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ముందుగా పాఠశాలలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తల్లి దండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గాడితప్పిన విద్యావిధానాన్ని చక్కదిద్దేందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖలో ఒక్కొక్కటిగా సంస్కరణ తీసుకువస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాలల్లో దాదాపు 36లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన 71లక్షల మంది తల్లిదండ్రులు 1.88లక్షల మంది ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరయ్యారన్నారు. ఎలాంటి హంగూ , ఆర్భాటం లేకుండా విద్యావాతావరణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరుకావడం ఒక పండుగలాగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈసమావేశం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధనకు ఈకార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం నైతిక విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందన్నారు. పిల్లలు స్కూలుకు రాకపోతే తల్లిదండ్రుల ఫోన్‌లకు సమాచారం వచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పరిక్షా ఫలితాల , ఆరోగ్య విషయాలు కూడా మెసేజ్‌ల రూపంలో వస్తాయన్నారు. తల్లిదండ్రులు పనుల్లో పడి పిల్లల చదువును నిర్లక్ష్యంగా చేయవద్దన్నారు. మన ముందున్న టెక్నాలజీతో ఏదైనా సాధించగలమన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలని, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మన సంస్కృతిలో తల్లి, తండ్రి, గురువుకు ప్రాముఖ్యత ఉంటుందని అలాంటి తల్లిదండ్రి, గురువును కలిపి ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి రాష్ట్రంలో విద్యను ఆంధ్ర మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా తయారు చేసేందుకు కెజి నుండి పిజి కర్‌కులంను ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సూచనలమేరకు మార్పు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు చదువుతోపాటు నైతిక విలువలు నేర్పించాలన్నదే లక్ష్యమన్నారు. పాఠశాల స్థాయి నుండి మహిళలను గౌరవించడం నేర్పించాలన్నారు. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మానవసంబంధాలను మాదకద్రవ్యాలు నాశనం చేస్తాయన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం స్కూలు నుండే ప్రారంభం కావాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరరీల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. విద్యావిధానంలో నూతన సాంకేతిక విధానాన్ని తీసుకువచ్చి పిల్లల ప్రతిభను వెలికితీయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్‌కార్డులను పరిశీలించి విద్యార్థులు విద్యవైపు మళ్ళేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేను ఘనంగాసత్కరించారు.ఉపాధ్యాయులుశివకోటారెడ్డి, మహేష్, మీరావలి, సలాం, మల్లిఖార్జున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలో వేడుకగా తల్లిదండ్రుల సమావేశం వింజమూరు మండలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో జరిగింది. మండలంలోని 48పాఠశాలల్లో నోడల్ ఆఫీసర్ డాక్టర్ నిర్మలాదేవి, ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, మండల స్థాయి అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## విద్యార్థులు ఉన్నతశిఖరాలు అదిరోహించాలి చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజ



**బుచ్చి డిసెంబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బెజవాడ బుజ్జమ్మ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు ఈ పాఠశాలలో చదువుకున్న పిల్లలందరు ఉన్నత స్థాయికి వెళుతున్నారని ప్రస్తుతం చదువుతున్న బాలికలు కూడా మంచి ఫలితాలు తీసుకొని రావాలని ఆమె కోరారు. ప్రస్తుతం అన్ని కోర్సులలో బాలికలు ఉన్నత ఫలితాలు సాదిస్తున్నారని,అలాగే అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఆమె ప్రశంసించారు. పాఠశాలకు ఏదైనా మౌళిక వసతులు కావాలంటే మన శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా మన బడి మాసపత్రికను ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లెల సంజీవయ్య పాఠశాల అభివృద్ధికి కృషి



**నెల్లూరు,డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** మల్లెల సంజీవయ్య పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తానని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక ఏసీనగర్‌లోని మల్లెల సంజీవయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి నిరుపేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించటమే కూటమిప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 45వేలకు పైగా పాఠశాలల్లో నేడు ఈ సమావేశాలను నిర్వహించటం జరిగిందన్నారు. విద్యార్థులకు చెడు వ్యసనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం యాంటీడ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి సంధ్య, సిఐ సాంబశివరావు, మాజీ కార్పోరేటర్ ఉచ్చి బువనేశ్వరి ప్రసాద్, కమిటీ సభ్యులు మాధవి, పసుపులేటి మల్లిఖార్జున, సుబాన్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని లడ్డు పోటు నిర్మాణానికి రూ.50 లక్షల భారీ విరాళం



పెంచలకోన(రాపూరు),డిసెంబరు7ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామివారి నూతన లడ్డు పోటు నిర్మాణానికి కడప జిల్లాకు చెందిన స్వామి వారి భక్తుడు రూ. 50 లక్షల భారీ విరాళం ఆందజేశారు. స్వామి వారి ఆలయంలో నూతన లడ్డు పోటు నిర్మాణానికి కడప జిల్లాకు చెందిన సానేపల్లి చిన్న పెంచల రెడ్డి, వారి ధర్మపత్ని లక్ష్మమ్మల జ్ఞాపకార్ధం వారి కుమరుడు 60000వేల యు.ఎస్.ఎ డాలర్లు ఇండియన్ కరెన్సిలో రూ.50 లక్షల రూపాయిల భారీ విరాళాన్ని ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ప్రసాద్ రెడ్డి, అన్నవరం రామ్మోహన రెడ్డి,సానేపల్లి నరసింహ రెడ్డి,గోదేవి శ్రీనివాసులు ,ఆలయ ఎఇ వినోద్ తదితరులున్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



దుత్తలూరు,డిసెంబర్ 7,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న ప్రతి విద్యార్థి ఎలాంటి అవంతరాలు లేకుండా ఉన్నత స్థానంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అని అందులో భాగంగానే మంత్రి నారా లోకేష్ మెగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశానికి శ్రీకారం చుట్టారని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ అన్నారు.శనివారం స్థానిక మోడల్ స్కూల్ మరియు కళాశాల లో ప్రిన్సిపాల్ సైమన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్- టీచర్స్ డే కు ముఖ్య అథిధిగా ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ,విద్యార్థుల పురోగాభివృద్ధికి తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అందులో భాగంగానే ఈ మెగా పేరెంట్స్- టీచర్స్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి 45 వేల పాఠశాలల్లో ,నెల్లూరు జిల్లాలో 2604 పాఠశాలలో జరుగుతుందన్నారు.విద్యార్థులతో ఎమ్మెల్యే చర్చించారు. మండల కూటమి నేతలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్పల గ్రామోత్సవం



**ఉదయగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో అయ్యప్ప స్వాములు శని వారం గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణంలోని ప్రతి వీధిలో జరిగిన ఈ గ్రామోత్సవం కార్యక్రమాన్ని భక్తులు సందర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి మాల ధారులైన భక్తులు తీర్థ ప్రసాదాలు అందించారు. గ్రామోత్సవ కార్యక్రమంలో స్వాములు విజయ్, ఉప్పుటూరి శ్రీనివాసులు, హరి, పూణే, రమణ, పవన్ , వెంకటాద్రి, తదితర స్వాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి : మంత్రి ఆనం



**ఆత్మకూరు,డిసెంబర్7,ప్రభాతవార్త:** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ , టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం లో ప్రభుత్వం వేస్తున్న ప్రతి అడుగు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసమేనన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకోసం రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబు ఆలోచనతో రా ష్ట్ర చరిత్రలో ఒకే రోజున 45వేల పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 404 పాఠశాలల్లో ఈకార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారన్నారు. ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకంటే కూడా నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల ద్వారానే లభిస్తుందన్నారు. ప్రవేటు పాఠశాలల్లో ఇంటర్ చదివిన వారు కూడా పాఠాలు బోధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల క్వాలిఫైడ్ టీచర్లు విద్యాబోధన చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల వైపు నడిపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తుకోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే తాను ఈస్థాయికి చేరుకున్నానన్నారు. విద్యార్థులందరూ భారత రాష్ట్రపతి , దివంగత డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలవైపు కూడా ఆసక్తి కనరపచాలని, ఆదిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లోని సమస్యలను పేరెంట్స్ మీటింగ్ ల్లో తల్లిదండ్రులు నిర్భయంగా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులను తమ బిడ్డల వలె భావించి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. తరచుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం ద్వారా వారి మధ్య మంచి అనుబంధం బలపడుతుందని ఈపరిణామం విద్యార్థుల్లో గొప్ప మార్పుకు అవకాశం కలుగుతుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు ఆయన ఇటీవల ఆత్మకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్‌బాల్ క్రీడల్లో ప్రతిభ చూపి పంజాబ్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 160మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ట్రాక్‌షూట్‌లను మంత్రి ఆనం అందజేశారు. అనంతరం ఆయన ఆత్మకూరులోని గురుకుల పాఠశాలకు వెళ్ళి అక్కడ జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆపాఠశాలకు 15కంప్యూటర్లు, ఆర్ఒ ఆర్ వాటర్‌ట్యాంక్ నిర్మాణం, ప్రహరీగోడ, వెయింట్‌హాల్, తల్లిదండ్రులు వేచి ఉండేందుకు హాలు, టాయిలెట్‌ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఇఒ విద్యారమ, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, డిప్యూటీ డిఇఒ జానకిరాం, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు అనంతలక్ష్మి, కామేశ్వరి, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎంఇఒ జ్యోతి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్‌లు జరీనా, బాలకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల పట్ల కూడా దృష్టి సారించాలి



**కోవూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త** :ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. స్థానిక పాఠశాల ఆవరణంలో ఇటీవల మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచి 12 వెండి పతకాలు సాధించిన విద్యార్థులను ఆ ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేలా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మలు ప్రోత్సహించారని, వారికి సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు యూన్సీరాణిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే మెదడు మరింత పదునెక్కుతుందన్నారు. ముఖ్యంగా విద్యాకమిటీ చైర్మన్‌లు పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కోవూరు నోడల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు వై. విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, చెంచులక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. .

## సమిష్టి సహకారంతోనే పాఠశాలల పురోభివృద్ధి సాధ్యం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడి



**నెల్లూరు, డిసెంబరు7 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇలా సమిష్టి సహకా రంతోనే విద్యాలయాల పురోభివృద్ధి సాధ్యమౌ తుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శని వారం నగరంలోని స్థానిక దర్గామిట్ట లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2604 పాఠశాలల్లో నేడు ఆత్మీయ సమావేశాలను నిర్వహించటం జరిగిందన్నారు. గతంలో ఇలాంటి కార్యక్రమం జరగలేదన్నారు. పాఠశాలల అభివృద్ధితోపాటూ విద్యార్థుల విద్యాభివృదికి సైతం తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయగలుగుతామన్నారు. విద్యా ర్దుల తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా ప్రతి రోజు విదా ్యర్దులతో కొద్ది సమయం గడపాలని తద్వారా వారి వారి మనోభావాలను అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్దులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా బాగా చదవి ఉన్నత స్దానాలను చేరుకోవాలని ఆయన కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, ప్రదానోపాద్యాయులు కృష్ణారెడ్డి, పాఠశాల అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

